తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం

06 ఆగష్టు 2025

పేజీలు : 8

Follow :

### ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపును

## ప్రజలు వినియోగించుకోవాలి

- యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన తండ్రి కొడుకులకు అభినందనలు
- ఆగస్టు 8 వరకు సమీకృత కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంపు నిర్వహణ
- ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ఆగస్టు 05(జనంసాక్షి) :**
ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యు. ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన తండ్రి కొడుకులకు అభినందనలు యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రోస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని అధిరోహించిన పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తండ్రి కొడుకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సెంటనరీ కాలనీకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక మాజీ సైనికుడు ఇంటర్నేషనల్ మౌంటనీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హొల్డర్ ఇప్పటికే దాదాపు 12 పర్వతాలను అధిరోహించిన లెంకల మహిపాల్ రెడ్డి తన కొడుకును కూడా పర్వతారోహుకుడిని చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం పర్వతాన్ని అధిరోహించేలా శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణా నంతరం హిమాచల్ ప్రదేశ్ లోని పతాల్సు పర్వతాన్ని వివేకానంద రెడ్డి అధిరోహించడం జరిగింది . తనలో ఉన్న ఆసక్తి ని గమనించిన తండ్రి మహిపాల్ రెడ్డి శిక్షణను ఇచ్చి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయినటువంటి మౌంట్ ఎల్బ్రోస్(5642 ఎంటి) పర్వతారోహణకు ఈనెల 28న రష్యాకు బయలుదేరడం జరిగింది అక్కడ చేరుకున్న వివేకానందకు ఐదు రోజుల శిక్షణ అనంతరం పర్వతాన్ని మూడవ తారీకు ఆదివారం రోజున అధిరోహించడం జరిగింది. అత్యంత ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ మాస్టర్ వివేకానంద రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై లిసే నోటు డ్రగ్స్ అనే బ్యానర్ ని ఆవిష్కరించడం జరిగింది. యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనేదే మహిపాల్ రెడ్డి యొక్క ముఖ్య ఉద్దేశం మహిపాల్ రెడ్డి అధిరోహించిన అన్ని పర్వతాలపై సే నోటు డ్రగ్స్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించడం జరుగుతుంది, రాబోయే కాలంలో మరిన్ని పర్వతాలను అధిరోహించి మన తెలంగాణ మరియు భారతదేశ కీర్తి పతాకాలను పర్వతాలపై ఎగురవేయాలని కలెక్టర్ తెలిపారు. తమకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన గౌరవ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు మహిపాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### ముఖ గుర్తింపు హాజరు నమోదు

## శాతం పెంచాలి

విద్యార్థులు రోజూ బడికి వచ్చేలా చూడాలి..

ఎంఈఓ లు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించాలి..

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.. వార్తా మెయిన్ పేజీలో

### గర్రెపల్లి మోడల్ స్కూల్ ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్

**సుల్తానాబాద్,ఆగస్టు 05(జనంసాక్షి) :**
మండలంలోని,గర్రెపల్లి మోడల్ స్కూల్ ను మంగళవారం డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. అందులో భాగంగా మోడల్ స్కూల్ యొక్క స్వచ్ఛత పరిశుభ్రత వాతావరణం పరిశీలించారు. దీనితోపాటు ఉపాధ్యాయుల డైరీ ని ఉపాధ్యాయుల బోధనను,విద్యార్థుల హాజరు శాతాన్ని మోడల్ స్కూల్ వేస్తున్న పెయింట్ ను దుర్గా ప్రసాద్ పరిశీలించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో మమేకమై విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. స్వచ్ఛత పరిశుభ్రత, టాయిలెట్స్ పరిశుభ్రతను పరిశీలించి ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొండయ్యను అభినందించారు.





## కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఫాగింగ్ చేయించడంలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిపై ఆగ్రహం

ఫ్రై డే - డ్రై డే పక్కాగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

వార్తా లోపలి పేజీలో

### కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లో గత పాలక వర్గం చేసిన

## అవినీతిని బహిర్గతం చేసిన గడ్డం విలాస్ రెడ్డి

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి

వార్తా మెయిన్ పేజీలో





## మండల అధ్యక్షుడు అన్వర్ ను సన్మానించిన చత్రపతి శివాజీ యువసేన

**మంథని, (జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ ను మంగళవారం ఛత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపెల్లి సతీష్ మాజీ అధ్యక్షుడు మల్యాల శేఖర్ గౌడ్, జంగపెల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సతీష్, దయ్యాల సురేష్ లు పూలమాల, శాలువాతో సత్కరించి, స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 05 జనం సాక్షి**
ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి శ్రావణమాసం రెండవ మంగళవారం సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారినీ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజాల అనంతరం,ఆర్యవైశ్య సోదరీ మణులు మహిళలకు పసుపు బొట్ల తీరొక్క పూలతో పుష్పాలంకరణ, లలితా సహస్రనామాలు,కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సోదరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జెండా బాలాజీ జాతరలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**ఆర్మూర్, ఆగస్టు 5 ( జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని జెండా బాలాజీ జాతరలో మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గర్భగుడిని సందర్శించి మొక్కులు చెల్లించారు. సర్వ సమాజ్ కమిటీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని సత్కరించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, సీనియర్ నాయకులు పోల సుధాకర్, గంగ మోహన్ చక్రు, సర్వ సమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కామారెడ్డిలో కటౌట్ కలకలం కాంగ్రెస్ పార్టీలో అంతర్మదనం

❑ మున్సిపల్ కార్యాలయం ఎదుట వెలిసిన కొండల్ రెడ్డి భారీ కటౌట్

❑ కార్యకర్తల అయోమయం షబ్బీర్ అలీ పరిస్థితి ఏంటని భారీ చర్చ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన కామారెడ్డిలో అధికార కాంగ్రెస్ పార్టీలో గంధర గోళం నెలకొంది. నిన్న మొన్నటి వరకు స్థబ్దుగా ఉన్న పార్టీలో మంగళవారం కామారెడ్డి మున్సిపల్ ఎదుట వెలసిన సీఎం రేవంత్ రెడ్డి ఆయన సోదరులు కొండల్ రెడ్డి కటౌట్ వెలియడంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. నిన్న మొన్నటి వరకు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలు ఉన్నాయన్న కార్యకర్తలకు ప్రస్తుతం కొండల్ రెడ్డి ఏర్పాటు చేసిన కటౌట్ తో అసలు పార్టీలో ఏం జరుగుతుందని చర్చ మొదలైంది. ఇది ఇలాగే కొనసాగితే కాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ బారీ మూల్యం చెల్లించుకోక తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర్లో ఉండడంతో పార్టీ మనుగడపై కార్యకర్తల్లో ఆశలు సన్నగిల్లుతాయని పార్టీ ప్రముఖులు బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. ఏది ఏమైనా పార్టీ అధిష్టానం రేవంత్ రెడ్డి సర్కార్ పై నజర్ పెట్టాలనే వాదనలు వినిపిస్తున్నాయి.





## మారుతి మందిరంలో లక్ష తమలపాకుల సామూహిక దీక్షలు

**బోధన్, ఆగస్టు 5 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని శ్రీ మారుతి మందిరంలో శ్రావణమాసాహాన్ని పురస్కరించుకుని మంగళవారం లక్ష తమలపాకుల చేత సామూహిక నూట ఒక జంటల చేత మహోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి రాములు, ఆలయ కమిటీ చైర్మన్ గుండేడి శంకర్ గారి యొక్క ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని స్వామివారికి తీర్థప్రసాదాలు స్వీకరించి అనంతరం అన్నప్రసాదంలో పాల్గొన్నారు.



## నేడు పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 5 జనం సాక్షి**
ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాల వరపదాయని అయినటువంటి పోచారం ప్రాజెక్టు నీటి విడుదల నేడు చేయడం జరుగుతుందని ఇరిగేషన్ డిఈ.వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సంవత్సరం వానాకాలం సందర్భంగా పోచారం ప్రాజెక్టులోనికి 17 అడుగుల వరద నీరు వచ్చి చేరిందని డిఈ.వెంకటేశ్వర్లు తెలిపారు.కావున ఖరీఫ్ పంటల నిమిత్తం నీటిని ఉదయం 11 గంటలకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు నాయకులు రైతులు హాజరుకావాలని ఆయన కోరారు. నీటి విడుదలకు జిల్లా కలెక్టర్ జితేష్ సంగ్వన్ వస్తున్నట్లు సమాచారం.



## గ్రామస్తులకు ఇసుక లారీలకు పర్దాలు కట్టే ఉపాధి కల్పించాలని వంటావార్పు చేసిన గ్రామస్తులు

**వీణవంక ఆగస్టు 5 (జనంసాక్షి)**
వీణవంక ఇసుక లారీలకు పర్దాలు కట్టే ఉపాధి కల్పించాలని కోరుతూ వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామస్థులు ఇసుక లారీల మీద పర్దాలు కప్పే ఉపాధి కల్పించాలని కోరుతూ గ్రామ పంచాయితీ ముందు చేపట్టిన రిలేనిరాహార దీక్ష 27వ రోజుకు చేరింది.రిలేనిరాహార దీక్షలో భాగంగా మంగళవారం గ్రామస్థులంతా కలిసి రోడ్లపై టెంట్లు వేసి వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు.రోడ్లపైనే వంటలు చేసి,భోజనాలు చేశారు. గ్రామంలోని ఆంజనేయస్వామి, పోచమ్మ దేవాలయాలకు డప్పు చప్పులతో వెళ్ళి వారి సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. కొండపాక ఇసుక క్వారీ నుండి వెళ్తున్న ఇసుక లారీలపై పర్దాలు కట్టే ఉపాధి అవకాశం కల్పించాలని 27వ రోజు రిలేనిరాహార దీక్షలో భాగంగా గ్రామస్థులం అందరం కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,సమస్య పరిష్కరించే వరకు రిలేనిరాహార దీక్ష కొనసాగుతుందని ఈ సందర్భంగా హిమ్మత్ నగర్ గ్రామస్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గెల్లు మల్లయ్య,రవీందర్ రెడ్డి,కొండల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ,రమేష్ ,కొమురయ్య తోపాటు గ్రామ పెద్దలు,మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సాలూర మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



**బోధన్, ఆగస్టు 5 ( జనంసాక్షి ) :**
సాలూర మండల కేంద్రంలోని సాలూర-2 అంగన్వాడి కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్ సాలూర సెక్టార్ సూపర్వైజర్ గంగవేణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను గురించ తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించడం వల్ల ఆ బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అలాగే ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని, ఇతర ద్రవ పదార్థాలు పట్టించకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సాలూర ఆరోగ్య కేంద్ర వైద్యులు రాజ్ కుమార్, సూపర్వైజర్ గంగవేణి, అంగన్వాడి టీచర్లు సునీత, గంగామణి, గోదావరి, సరోజ, మహాదేవి, తల్లులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్ దేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలి



## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఆగస్టు 05** ఆధార్ అప్ దేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపదేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ దేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు.బయోమెట్రిక్ అప్ దేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ దేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ దేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు.ఆధార్ అప్ దేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యు. ఐ.డి. ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి. ఎం. కవిత, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన తండ్రి ,కొడుకులు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఆగస్టు 05(జనంసాక్షి) :** యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రూస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని అధిరోహించిన పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తండ్రి కొడుకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సెంటనరీ కాలనీకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక మాజీ సైనికుడు ఇంటర్నేషనల్ మౌంటనీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఇప్పటికే దాదాపు 12 పర్వతాలను అధిరోహించిన లెంకల మహిపాల్ రెడ్డి తన కొడుకును కూడా పర్వతారోహుకుడిని చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం పర్వతాన్ని అధిరోహించేలా శిక్షణను ఇవ్వడం జరిగింది.శిక్షణా నంతరం హిమాచల్ ప్రదేశ్ లోని పతాల్సు పర్వతాన్ని వివేకానంద రెడ్డి అధిరోహించడం జరిగింది . తనలో ఉన్న ఆసక్తి ని గమనించిన తండ్రి మహిపాల్ రెడ్డి శిక్షణను ఇచ్చి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయినటువంటి మౌంట్ ఎల్బ్రూస్(5642 ఎంటి) పర్వతారోహణకు ఈనెల 28న రష్యాకు బయలుదేరడం జరిగింది అక్కడ చేరుకున్న వివేకానందకు ఐదు రోజుల శిక్షణ అనంతరం పర్వతాన్ని మూడవ తారీకు ఆదివారం రోజున అధిరోహించడం జరిగింది.అత్యంత ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ మాస్టర్ వివేకానంద రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై లిసే నోటు డ్రగ్స్ అనే బ్యానర్ ని ఆవిష్కరించడం జరిగింది.యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనేదే మహిపాల్ రెడ్డి యొక్క ముఖ్య ఉద్దేశం మహిపాల్ రెడ్డి అధిరోహించిన అన్ని పర్వతాలపై సే నోటు డ్రగ్స్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించడం జరుగుతుంది, రాబోయే కాలంలో మరిన్ని పర్వతాలను అధిరోహించి మన తెలంగాణ మరియు భారతదేశ కీర్తి పతాకాలను పర్వతాలపై ఎగురవేయాలని కలెక్టర్ తెలిపారు.తమకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన గౌరవ పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు మహిపాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా నటరాజ్ గౌడ్

## వరుసగా ఏడవ సారి ఏకగ్రీవం రికార్డు



**ఎడపల్లి, ఆగస్టు 5 ( జనంసాక్షి ) :** ఎడపల్లి గ్రామ కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షులుగా గ్రామానికి చెందిన నటరాజ్ గౌడ్ ఏకగ్రీవ ంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో నటరాజ్ గౌడ్ ను కౌండిన్య గౌడ సంఘం అధ్యక్షు లుగా ఏడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో నటరాజ్ గౌడ్ రికార్డ్ సాధించారు. ఈ మేరకు అధ్యక్షులుగా నటరాజ్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఆర్ ఎల్లాగౌడ్, ఉపాధ్యక్షులుగా కందనూరి దయానంద్, కోశాధికారి బాలాగౌడ్, కార్యదర్శి ఆర్ స్వామి, సలహాదారులుగా చంద్రా గౌడ్, లక్ష్మీ నర్సాగౌడ్, వంగా గౌడ్, డి భూమా గౌడ్, యాదా గౌడ్, గౌడ సభ్యులు పాల్గొన్నారు.

# బీడీ స్కాలర్షిప్ కొరకై విద్యార్థులకు అవగాహన



**జగిత్యాల బ్యూరో, ఆగష్టు 05,(జనం సాక్షి)** చదువు కుంటున్న బీడీ కార్మికుల పిల్లలకు ప్రోత్సాహక ఉపకార వేతనం స్కాలర్షిప్ 2025-26 సంవత్సరంకు గాను బీడీ కార్మికుల పిల్లలకు ఆన్లైన్ ద్వారా స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకొనుట గురించి ఇంటింటికి డోర్ టు డోర్ అవగాహన కల్పిస్తున్న బీడి కార్మికులదవాఖాన డాక్టర్ శ్రీకాంత్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్. బీడీ కార్మికుల పిల్లలు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు :31,ఆగస్టు, 2025 చివరి తేదీగా, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులకు అక్టోబర్, 31,2025 చివరి తేదీగా విషయాన్ని అవగాహన చేస్తూ అధిక సంఖ్యలో బీడీ కార్మికుల పిల్లలు ఈ 2025బి26 సంవత్సరం గాను దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ శ్రీకాంత్ గారు కోరినారు . బీడీ కంపెనీ టేకేదారుసు మరియు బీడీ కంపెనీ మేనేజర్, బీడీ కంపెనీ ఏజెంట్,లు ప్రభుత్వ , ప్రైవేటు స్కూల్ యజమాన్యానికి తెలియజేస్తూ పిల్లలందరికీ ఆన్లైన్ ద్వారా కావాల్సిన డాక్యుమెంట్స్ పెట్టుతూ సరైన విధంగా దరఖాస్తు చేయించాలని కోరుతున్నారు.

# కట్ట పోచమ్మ గుడిని కాపాడండి


## కమీషనర్ కు 28వ వార్డు కాలనీ వాసుల



బోధన్, ఆగస్టు 5 ( జనంసాక్షి ) : బోధన్ పట్టణంలోని చెక్కితలాబ్ 28వ వార్డులో గల వంద సంవత్సరాల చరిత్ర కలిగిన కట్ట పోచమ్మ గుడి ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరగడం, గుడికి వెళ్లే ప్రాంగణంలో మలవిసర్జన, మూత్ర విసర్జన చేయడం వలన భక్తులకు ఇబ్బంది కరంగా ఉంటుందని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతూ వార్డు ప్రజలు మంగళవారం మున్సిపల్ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ కు రిపెంటేషన్ ఇవ్వడం జరిగిందని కానీ ఎలాంటి స్పందన రావడం లేదన్నారు. గ్రామంలో ఏ వివాహం జరిగిన అమ్మవారికి బట్టలు ఎక్కించడం జరుగుతుందని అలాంటి పవిత్రమైన అమ్మవారి ఆలయం ప్రాంగణంలోని ఇలాంటి అసభ్యకరమైన కార్యక్రమాలు జరగడం చాలా బాధాకర మన్నారు. భక్తులకు కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. కావున వీటిపై అధికారులు దృష్టి పెట్టి అమ్మవారి ప్రాంగణాన్ని శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు, 28వ వార్డు ఇంచార్జ్ ఎనుగంటి గౌతమ్ గౌడ్, 28వ వార్డు కాలనీవాసులు ప్రీతం, బూత్ అధ్యక్షుడు బిల్లా విజయ్, గంగాసాగర్, బీవీఎస్ బోధన్ పట్టణ అదక్షుడ కస్ప లింగం, శ్రీకాంత్, కిరణ్, బూత్ అధ్యక్షుడు వెంకటేష్, దీపక్, కళ్యాణ్, ప్రసాద్, ఆకాష్, వినోద్, ఆకాష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వాముల ఆరాధన మహెూత్సవం

**రామడుగు(జనంసాక్షి):** మండలంలోని రుద్రారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధనమహెూత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు కోటగిరి నరసింహ చారి కమిటీ సభ్యులు కట్ట బ్రహ్మచారి కట్టా మల్లేశం చొప్పదండి రమేష్ చారి కట్టా పురుషోత్తమా చారి కట్టా శ్రీధరాచారి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి. శక్తి కేంద్రం ఇంచార్జ్ మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్టా రవీందర్ మండల నాయకులు మునిగంట శ్రీనివాసచారి. లక్ష్మణ్. రుద్రారం గ్రామ భూత్ అధ్యక్షులు కోటగిరి ప్రశాంత్ చారి ఓరుగంటి మహేష్ రంగసాయిపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మండల శేఖర్ లింగంపల్లి శ్రీనివాస్ బసనవేని శేఖర్ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు



# సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**సైదాపూర్ ఆగస్టు 5 (జనంసాక్షి)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల ంలోని సర్వేపేట గ్రామ ంలో సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు వేగవంతం చేయాలని సూచించారు ఆమె వెంట తహసిల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ రాజకుమా ర్,గౌడ సంఘం నాయకులు గోపగోని నవీన్ గౌడ్ తదితరులున్నారు.

# బోధన్ ఏరియా ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు

**బోధన్, ఆగష్టు 5 ( జనంసాక్షి ) :** బోధన్ ఏరియా ఆసుపత్రిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా డెలివరీ అయిన బిడ్డకు ముర్రుపాలు పట్టించి తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మొదటిగా వచ్చే పాలు బంగారు ద్రావణంతో సమానమని మొర్రు పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని కేవలం ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. ఏడు నెలలు పడగానే అదనపు ఆహారంతో పాటు బిడ్డకి మూడు సంవత్సరాల వరకు తల్లిపాలు పట్టాలని డబ్బాపాలు అంటువ్యాధులకు పుట్టల రోగమని తల్లిపాలు శ్రేయస్కరమన్నారు. డాక్టర్ గైనకాలజిస్ట్ సుష్మా, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద లారీ డ్రైవర్ కొడుకు ఉన్నత విద్య కి ఆర్థిక సహాయం చేసిన తాళ్ళపల్లి మనోజ్ గౌడ్




**సుల్తానాబాద్,ఆగస్టు 05(జనంసాక్షి) :** మండలం లోని నీరుకుల్ల గ్రామం కి చెందిన వీరస్వామి వృత్తి రీత్యా లారీ డ్రైవర్. చదువు మానేసిన తన కొడుక్కి ఏదైనా టెక్నికల్ కోర్సు జాయిన్ అయ్యి జాబ్ కోసం ప్రయత్నాలు చేయాలని భావించగా ఈ విషయం శ్రీపతి రాజు గౌడ్,ద్వారా విషయం తెల్సిన తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ తనకి కోర్సులకి టాలీ ప్రైమ్,మరొక కోర్సు చదువు కి ఆర్థిక సహాయం కోసం ముందుకి వచ్చి స్వయంగా కరీంనగర్ ఇన్స్టిట్యూట్ కి వెళ్ళి 50% ఫీజు రాయితీ మాట్లాడి మిగతా 50% ఫీజు చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ యువత చదువుకి, ఉద్యోగాల్లో అవకాశాలకు మా సహాయ సహకారాలు ఎప్పు డూ ఉంటుంది అని, హైదరాబాద్ లో ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు ఇప్పించామని, ఇం కా ఎవరికి అయినా సహాయం చేస్తామనీ గత 6 ఏళ్లుగా పెద్దపల్లి జిల్లా లో విద్యా వైద్యం, క్రీడలు, పెళ్లి లకు నిరుపేద ప్రజలకి తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహ కారాలు అందిస్తున్నామని, తమకి ఉన్నంతలో ఎల్లపుడూ నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి గజమాలతో భారీ ఘన సన్మానం



**సుల్తానాబాద్,ఆగస్టు 05 (జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన ఎన్ రామచంద్రరావు పెద్దపల్లి జిల్లా కేంద్రం ఎంబి, గార్డెన్ లో జరిగిన జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరుకాగా, సుల్తానాబాద్ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్దఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం.జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, సామాజికవేత్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నేత మీస అర్జున్ రావు తోపాటు బిజెపి జిల్లా కార్యదర్శి, సౌదరిమహేందర్ యాదవ్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, నాగుల మల్యాల తిరుపతి, చాత్రాజ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద విద్యార్థులు ఎంపిక




**సుల్తానాబాద్,ఆగస్టు 05(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద పాఠశాల,కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు వివేకానంద విద్యాసంస్థల యజమాన్యం పేర్కొన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల,2న జరిగిన పెద్దపల్లి జిల్లాస్థాయి అథ్లెటిక్ జావలిన్ త్రో పోటీలో విజ్ఞ, సంజన, మనోజ్ కుమార్, శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించారు.ఆగస్టు 7న జనగాం లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ భూసారపు రవీందర్, చైర్మన్ భూసారపు బాలకిషన్, డైరెక్టర్ ఉమారాణి, సుజాత విద్యార్థులను అభినందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. సాయికుమార్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేముల కిరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత,వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గట్టెపల్లి విద్యార్థులు



**సుల్తానాబాద్,ఆగస్టు 05(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావెలిన్ త్రో పోటీలకు గట్టెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో పోటీల లో గట్టెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు జి హనుమంతు 14 సంవత్సరాల విభాగంలో గోల్డ్ మెడల్, జి రమాదేవి 12 సంవత్సరాల విభాగంలో సిల్వర్ మెడల్, 14 సంవత్సరాల విభాగంలోజోయా సిల్వర్ మెడల్ సాధించి 7న జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఎం పికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం వి. అన్నపూర్ణ, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, ఏ ఏ పీ సి చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సుల్తానాబాద్,ఆగస్టు 05(జనంసాక్షి) : రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మాట్లాడుతూ, బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూస్వామి నుండి మాకు రక్షణ కల్పించండి



సుల్తానాబాద్, 5(జనం సాక్షి): మండలంలోని రేగడి మద్దికుంట గ్రామ శివారులోని సర్వే నంబర్ 8 71లో మా భూమి కి వెళ్ళడానికి ఉన్నటువంటి త్రోవను, రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన భూస్వామి నోముల రాఘవరెడ్డి, నోముల వెంకటేశ్వర్ రెడ్డి రాత్రికి రాత్రి జెసిబి తో త్రోవను ధ్వంసం చేసి మా యొక్క పొలానికి వెళ్లకుండా చేస్తున్నాడని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన రైతులు చాట్ల స్వామి, చాట్ల శ్రీనివాస్, చాట్ల రాయగట్టు అన్నదమ్ములు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంగళవారం వారు, విలేకరులతో మాట్లాడుతూ నోముల రాఘవరెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా మా యొక్క పొలంలోకి వెళ్లడానికి ఉన్నటువంటి త్రోవ నాకు సంబంధించిన భూమి అని దౌర్జన్యంగా మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ, పంచాయతీ పేరుతో కాలయాపన చేస్తున్నారని, రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన పెద్దమనుషులు కూడా రాఘవరెడ్డికి మద్దతు ఇస్తూ మాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మేము రాఘవరెడ్డికి భూమి విక్రయించినప్పుడు త్రోవ విడిచిపెట్టి విక్రయించామని వారు స్పష్టం చేశారు. రోడ్డు ప్రక్కన మొదటి బిట్టు రాఘవరెడ్డికి చెందిన వ్యవసాయ భూమి ఉందని రెండవ బిట్టు వ్యవసాయ భూమి మా యొక్క ముగ్గురు అన్నదమ్ములకు ఉండడంతో, గత కొన్ని నెలల క్రితం మాకు ఉన్న భూమి కూడా విక్రయిస్తామని చెప్పిన పాపానికి, తక్కువ ధరకు రాఘవరెడ్డి అడగడంతో మేము అట్టి భూమిని రాఘవరెడ్డికి ఇవ్వలేదని, దాన్ని దృష్టిలో పెట్టుకొని రాఘవరెడ్డి మమ్మల్ని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. మేము వ్యవసాయం చేసుకొని ఇట్టి భూమిపైన ఆధారపడి ఉన్నామని, గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి త్రోవను రాఘవరెడ్డి తన భూమిలో కలుపుకోవడానికి ఉన్నటువంటి 15 ఫీట్ల త్రోవను తన భూమిలో కలుపుకోవడంతో, మా యొక్క భూమికి వెళ్లడానికి త్రోవ లేక దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. రాఘవరెడ్డి భార్యను తాము కొట్టకున్నా,పోలీస్ స్టేషన్లో రాఘవరెడ్డి భార్యతో ఫిర్యాదు చేయించి మా ముగ్గురిపై అక్రమ,కేసు నమోదు చేయించారని తెలిపారు. ఉన్నటువంటి బావిలో కూడా రాఘవరెడ్డికి పొత్తు ఉందని, ప్రక్కనే ఒక గుంట భూమి కూడా రాఘవరెడ్డికి ఉందని వారు తెలిపారు. రాఘవరెడ్డికి భూమి తక్కువ వస్తుందని తెలపడంతో రాఘవరెడ్డి క్రింద ఉన్న మా యొక్క భూమిలో గుంటన్నరా వ్యవసాయ భూమి కూడా ఇచ్చామని తెలిపారు. మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యమని వారు వాపోయారు. రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన పెద్దమనుషులు కూడా మాకు అన్యాయం చేయవద్దని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన రైతులు చాట్ల స్వామి చాట్ల శ్రీనివాస్ చాట్ల రాయగట్టు వేడుకున్నారు. భూస్వామి రాఘవరెడ్డి నుండి మాకు ప్రాణభయం ఉందని రక్షణ కల్పించాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# బిజెపి వైఖరితో ముందుకెళ్తోంది



**సుల్తానాబాద్,ఆగస్టు 05(జనంసాక్షి) :** ఎల్లంపల్లి ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై బిజెపి పార్టీ స్పష్టమైన వైఖరిని అవలంబిస్తోందని, అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని గతంలోనే భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు సుల్తానాబాద్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలు నాణ్యత పై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణ కోరితే, పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్ర బిజెపి నాయకులకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, గతంలోనే బిజెపి పార్టీ ఎల్లంపల్లి ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశామని రామచంద్రరావు గుర్తు చేశారు. నాణ్యత లోపంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ దర్యాప్తు జరిపించవచ్చని తెలిపారు. కాళేశ్వరం అవినీతి అక్రమాలపై ఘోస్ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టవచ్చని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన జీవో రద్దు చేయాలని ప్రభుత్వం ఇంత వరకు అడగలేదని రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీలుచిన్న మైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసీ పేట లింగయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, పెద్దపల్లి పార్లమెంటు నాయకులు గోమాసే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు,సామాజిక వేత్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నాగుల మల్యాల తిరుపతి, బిజెపి నాయకులు కామని రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి యాదవ్,భాగ్యలక్ష్మి, వనజ, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మల్లాపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మల్లాపూర్, ఆగస్టు05( జనం సాక్షి) మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్య లపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికా రులకు ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు వేగవంతంగా అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, మల్లాపూర్ తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రాయితీ పైన వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి షాహిద్ అలీ**

మేడిపల్లి, ఆగస్టు 5 (జనంసాక్షి ): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రికరణ(%ాహీాఏ%) పథకం కింద రైతులకి రాయితీపైన వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ పైన ఈ పథకానికి సన్నకారు, చిన్న, మహిళా రైతులు అర్హులు.సన్న, చిన్న కారు , ఎస్సీ ఎస్టీ రైతులకు మరియు మహిళా రైతులకు 50% సబ్సిడీ పైన ఈ వ్యవసాయ పనిముట్లను అందించనున్నారు. మిగతా రైతులకు 40 శాతం సబ్సిడీ పైన పనిముట్లు అందించనున్నారు. కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో గాని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు వేదికల్లో గాని దరఖాస్తు చేసుకోవాలి.

**కావాల్సిన పత్రాలు:**

పట్టాదార్ పాస్ బుక్ నకలు,ఆధార్ కార్డు నకలు,అప్లికేషన్ ఫారం Rc(ట్రాక్టర్ తో నడుపు యంత్రాలకి)

**మేడిపల్లి మండలానికి రాయితీ అందుబాటులో ఉన్న యంత్రాల వివరాలు:**

ట్రాక్టర్ ద్వారా నడిచే యంత్రాలు: 11,పవర్ వీడర్:1,బ్యాటరీ స్ప్రేయర్:154,పవర్ స్ప్రేయర్:25,సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్:2 బ్రష్ కట్టర్:2, Rotavator:09,పవర్ టిల్లర్:01, స్ట్రా బేలర్స్:02 ఉన్నాయని తెలియజేశారు.

## నాగిరెడ్డిపేట్ ఇన్చార్జి ఏపిఎంగా రామ్ నారాయణ గౌడ్

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 5 జనం సాక్షి.**

నాగిరెడ్డిపేట్ మండల ఏపీఎంగా ఇంతకుముందు పనిచేసిన జగదీష్ కుమార్ ఇటీవల మద్నూర్ మండల బదిలీకావడంతో ఆయన స్థానంలో ఎల్లారెడ్డి మండలం ఏపీఎంగా పనిచేస్తున్న రామ్ నారాయణ గౌడ్ మండల ఇన్చార్జి ఏపిఎంగా బాధ్యతలు స్వీకరించారు.ఆయనకు జిల్లా ఉన్నత అధికారులు మండల ఏపిఎం ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం రామ్ నారాయణ గౌడ్ నాగిరెడ్డిపేట్ మండలము ఇన్చార్జి ఏపిఎంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల సమైక్య కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు శాంతమ్మ,సీసీలు రమేష్, దత్తు,శ్రీనివాస్ రెడ్డి,సుజాత అకౌంటెంట్ రాజు,ఆపరేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.





## ఏసీపీ రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన సయ్యద్ అన్వర్ మంగళవారం గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ముస్త్రాల దామోదర్, అబ్దుల్ రఫీక్, బొల్లపల్లి శంకర్, గడ్డంబాపు, సయ్యద్ ఇక్బాల్, రంగు సత్యనారాయణ, మాల్యాల తిరుపతి, కిషన్ రెడ్డి, పిల్లి శేఖర్, అనవేణి లక్ష్మీరాజం, ఇనగంటి మురళి, మల్యాల మహేష్, కాడిపెల్లి సుమన్, మహమ్మద్ రఫీక్ సోహెల్, జంగిలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్ ప్రారంభోత్సవం




**కథలాపూర్, ఆగస్టు 5 ( జనంసాక్షి)**

కథలాపూర్ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ అప్ కొత్త బాడీ ఫ్రిజర్ ప్రారంభోత్సవంలో భాగంగా చీఫ్ గెస్ట్ గా సెకండ్ డిస్టిక్ వైస్ గవర్నర్ గుంటుక చంద్రప్రకాష్ రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు జోన్ చైర్మన్ గండ్ర అజయేంద్ర రావు మరియు కథలాపూర్ లయన్స్ క్లబ్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా పండ్లు బ్రెడ్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి సెక్రెటరీ జవిడి ప్రతాపరెడ్డి కోశాధికారి పిడుగు ప్రసాద్ రెడ్డి సభ్యులు కొమ్ముల కిషన్ రెడ్డి రిక్కల సంజీవరెడ్డి పుండ్రా జనార్దన్ రెడ్డి మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఎల్లాల ప్రతాప్ రెడ్డి పుడుకుటాపు సంతోష్ రెడ్డి మరియు గడ్డం భూమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ సంగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి..

**సదాశివ నగర్ ఆగస్టు 5 (జనంసాక్షి)**

సాన్ సంగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షులు గైని నాగేశ్వరరావు కోరారు. మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ మండల సమావేశం మండల అధ్యక్షులు కొప్పుల నర్సారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13 నుంచి భారతీయ కిసాన్ సంఘ్ శిక్షణ తరగతులు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు సకాలంలో అందరూ హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని నాగేశ్వర్ రావు, జోనల్ అధ్యక్షులు లొంక వెంకట్ రెడ్డి, కార్యదర్శి మార నారాయణరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## సోయాబిన్ పంటపై క్షేత్ర స్థాయి శిక్షణ

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 05 (జనం సాక్షి) :**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మెనూర్ గ్రామంలో గల రైతు వేదికలో సోయాబీన్ పంటపై క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్ (ఎన్ఎంఈఓ) పథకం కింద డిఎస్ బి 34 రకం సోయాబీన్ విత్తనాలు రైతులకు సరఫరా చేశారు. అందులో భాగంగా మంగళవారం క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించి, రైతులకు సోయాబీన్ పంటల మీద ప్రస్తుత పంట యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా సైటిస్ట్ అనిల్ రెడ్డి మాట్లాడుతూ సోయాబీన్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు సూచించారు. అలాగే సోయాబీన్ వేసిన పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పొగాకు లద్దె పురుగు మరియు యెల్లో మోసాయిక్ వైరస్ గమనించి తగు నివారణ చర్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైటీస్ట్ రెవన్, ఏవో రాజు, ఎఫ్పిఓ చైర్మన్ చట్లవర్ గోపాల్, ఏఈవో విశాల్ గౌడ్,గ్రామ రైతులు కుశల్, గంగారాం,భీంరావు, గోపాల్, నాగనాథ్, సాయిబాబా, సురేష్, బస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు



**పిట్లం,ఆగస్ట్05,(జనం సాక్షి)**

మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.ప్రతి రోజు ఉదయం శివాలయంలో నిత్యాభిషేకం,అనంతరం పార్వతి దేవి అమ్మవారి ముందర సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పూజల అనంతరం సుహాసినిలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు.మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**చొప్పదండి, ఆగస్టు 5( జనంసాక్షి):**

చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, ఆలయ అర్చకులు సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం వేడుకల్లో భాగంగా స్వామివారికి పుస్తె మట్టెలు పట్టు వస్త్రాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. అనంతరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు .స్వామివారి కల్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు .కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షుడు యన్న మునీందర్,నలుమాచు రామకృష్ణ, కత్తి రమేష్, పోరండ్ల భాస్కర్ ,పూసాల భూమేష్ ,పిట్టల మల్లేశం, గుర్రం సమ్మర్ రెడ్డి ,పిల్లి సాయి చందు, చల్ల శివారెడ్డి , దూస రాము,చీకట్ల లచ్చయ్య ,డోలక్ రాజు , కొత్తపెల్లి లక్ష్మణ్ బాబు, శెట్టిపల్లి దామోదర్, పోతురాజు, శేఖర్,పూదరి లక్ష్మయ్య, పూదరి రాములు, గోపాల్ రెడ్డి, అలస లక్ష్మీనారాయణ, పిట్టల సత్యం వడ్లకొండ శ్రీనివాస్ ,యామ రమేష్ మహేష్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 05,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య సమన్వయ అధికారి డాక్టర్ పి. పెంచలయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఓపి, ఐపి, ల్యాబ్, ఫార్మసీ సేవలను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. హాస్పిటల్‌లో ఉన్న రోగులను పరామర్శించి వారికి లభిస్తున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. సీజనల్ రోగుల పట్ల మరింత అప్రమతంగా ఉంటూ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆయన వెంట హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. రఘు, డాక్టర్. టి. ప్రదీప్ కుమార్, డాక్టర్ సిహెచ్. ఓంకార్, నర్సింగ్, సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ. నాగరాజు, జూనియర్ అసిస్టెంట్లు జె. వినయ్ కుమార్, బి. రంజిత్‌లు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీలో బూత్ అధ్యక్షులే కీలకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 5 (జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీలో బూత్ అధ్యక్షుల కీలకమనిదేశంలో అతిపెద్ద పార్టీ బీజేపీ రాష్ట్రంలో 40 లక్షల సభ్యత్వాలు చేసి దేశంలో మొదటి స్థానంలో ఉన్నామని,రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వంమేనని,సబ్బండ వర్గాలు బీజేపీ వైపు చూస్తున్నారు.ప్రతి కార్యకర్త కంకణ బద్దుడై పార్టీ కోసం పని చెయ్యాలని,యువత రాజకీయాల్లోకి రావాలని, మంగళవారం సరంపల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులుగా 168 అండ్ 169 అధ్యక్షుల ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా బూత్ అధ్యక్షులు మామిండ్ల శేఖర్ అండ్ మామిండ్ల వాయు కుమార్ లు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 6వార్డ్ లో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై కరపత్రాలు, స్టిక్కర్ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.భారతీయ జనతా పార్టీలో బూత్ అధ్యక్షులే కీలకం అని అన్నారు.దేశంలో అతి పెద్ద పార్టీగా బీజేపీ పార్టీ అవతరించిందని అన్నారు .రాష్ట్రంలో 40 లక్షల సభ్యత్వాలు చేసి దేశంలో ముందంజలో ఉన్నామని తెలియచే సారు .రాష్ట్రంలో 2029 లో ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు.సబ్బండ వర్గాలు బీజేపీ పార్టీకి అనుగుణంగా పని చేస్తున్నాయని తెలియచేసారు.ప్రతి కార్యకర్త కంకణ బద్దుడై పార్టీ గెలుపు కోసం పని గుర్తు చేసారు. రాజకీయాల్లోకి వచ్చి పెను మార్పు లు చెయ్యాలని యువతకు పిలిపునిచ్చారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 05 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ–2 ఏరియాలో సోమవారం రాత్రి ఎన్‌సీఓఏ క్లబ్‌లో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యములో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, దేవాచారి, పెంచాల తిరుపతి, డా॥ మధుకుమార్, కోలా శ్రీనివాస్ మాట్లాడారు. బీసీలు అంత ఏకమై మన భవిషత్తుకు, మన పిల్లల బంగారు భవిష్యక్తుకు జెండాలని పక్కన పెట్టి కేవలం బీసీ రిజర్వేషనే ఏకైక ఎజెండాగా ముందుకు సాగాలన్నారు. బీసీల హక్కులు, రిజర్వేషన్లను ,ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని, అలాగే మన బీసీలందరు మన సింగరేణి సంస్థ పురోభివృద్ధికి అహర్నిశలు కస్టపడి వార్షిక లక్షసాధనకు మనవంతు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. మన సింగరేణి చరిత్రలో బీసీ చీఫ్ లైజాన్ ఆఫీసర్, ఏరియా లైజాన్ ఆఫీసిర్స్ ని నియమించిన ఘనత మన ప్రియతమ సంస్థ సీఅండ్ఎండీకి దక్కుతుందని అలాగే మన ప్రియతమ డైరెక్టర్స్ కూడా బీసీల పట్ల సానుకూలంగా ఉన్నారని తెలిపారు. అనంతరం ఏరియా కమిటీలు, సెంట్రల్ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీ మెంబెర్స్‌కి నికమాకపు పత్రాలు అందచేయటం జరిగిందన్నారు. ప్రెసిడెంట్‌గా మురళి కృష్ణ, జనరల్ సెక్రటరీగా అనుమాండ్ల నవీన్ కుమార్, జిగురు రవీందర్, ట్రెజరర్ రవి, సెంట్రల్ కమిటీ మెంబెర్స్‌గా ఐలీ శ్రీనివాస్, విజయ్‌మోహన్, చెల్పూరు సతీష్ , సంబశివ రావు, మార్కండేయలు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది బీసీ నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ ఆటో బోల్తా విద్యార్థులకు గాయాలు



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 05,(జనంసాక్షి) :** కుక్క అడ్డు రావడంతో ఆటో బోల్తా పడి 7గురు విద్యార్థులకు గాయాలైన ఘటన మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బొప్పాపూర్ గ్రామానికి చెందిన 07గురు విద్యార్థులు ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట పాఠశాలలో చదువుతున్నారు. అదే గ్రామానికి చెందిన ఎస్కే మలంగ్ తన ఆటోలో విద్యార్థులను ఎక్కించుకొని బయల్దేరాడు. ఓ ప్రైవేట్ స్కూల్‌లో పాఠశాలలో దింపి మరో పాఠశాలలో విద్యార్థులను దింపడానికి సిరిసిల్ల – కామారెడ్డి ప్రధాన రహదారిపై గాయత్రి కళాశాల వద్ద ఒక్కసారిగా కుక్క అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దాంతో అందులో ఉన్న 7 గురు విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఆటో బోల్తా పడి పదవ తరగతి చదువుతున్న అర్షద్ రిజ్వాన్ కాలు విరిగి అశ్విని ఆసుపత్రిలో చిక్సిత పొందుతున్నాడు. మిగత విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడ్డ విద్యార్థులను జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, జిల్లా విద్యాధికారి వినోద్, ఎల్లారెడ్డిపేట మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజుమ్ పరామర్శించి హాస్పిటల్ సిబ్బందికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అలాగే కెడిసిసి బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మన్‌రావు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, జబ్బార్, కాంగ్రెస్ నాయకులు వంగ గిరిధర్‌రెడ్డి, చెన్ని బాబు, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్, గంట బుచ్చగౌడ్, ఎడ్ల రాజ్‌కుమార్, మెండే శ్రీనివాస్, పుల్లయ్యగారి తిరుపతిలు పరామర్శించారు.

## కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

### సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్



**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 05 (జనంసాక్షి) :** అధికార ముసుగులో సింగరేణి కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేసేందుకు గుర్తింపు ప్రాథమిక సంఘాలు పాల్పడుతున్నాయని సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. కార్మికులు ఆందోళన చెందుతున్నటువంటి సమ్మెపై బ్రాంచ్ కమిటీ సభ్యులు స్పందిస్తూ, జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన కార్మికులు ఆందోళనకు గురికావద్దన్నారు. తల్లి లాంటి సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి, మన కార్మికుల హక్కులను సంరక్షించుకోవడానికి సమ్మె విజయవంతం చేసిన కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కార్మికులు ఇటువంటి విధానాలకు దూరంగా ఉండి కార్మికులందరూ ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని కోరుకుంటూ, జేఏసీ పక్షాన అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు మద్దతు ఇచ్చి సమ్మె అనంతరం సమ్మె రోజున రెస్ట్ చేంజ్ చేయాలని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపామన్నారు. మేము జరిపామని ఒకరి మీద ఒకరు ఈ గొప్ప పని మేమే చేశామని చెప్పుకుంటూ రెస్టును సమ్మె రోజు పెట్టించడం వల్ల కొంతమందికి ఆర్థికంగా లాభం జరిగినప్పటికీ, సమ్మె ప్రాముఖ్యతను మరిచి కొంతమంది నాయకులకు కార్యకర్తలకు రెస్టు చేంజ్ చేసి మిగిలిన 90శాతం మంది కార్మికులను ఆందోళనకు గురి చేయడం సరికాదని, సమ్మె చేయకుండా డ్యూటీ చేసిన వారికి, సమ్మె రోజు రెస్టు పెట్టుకున్న వారికి తేడా ఏముందని, కార్మికులు వ్యతిరేకిస్తున్న విధానం భవిష్యత్తులో సమ్మె హక్కును, కార్మికుల ఐక్యతను విచ్చిన్నం చేసే విధంగా ఈ ఘటన సింగరేణి కార్మికులలో అయోమయ పరిస్థితిని కల్పించిందని, కార్మికుల జీతం చిట్టీలు బయటకు వచ్చేవరకు కూడా ఈ విషయం చాలామంది కార్మికులకు తెలియకపోవడం విడ్డూరమని, భవిష్యత్తులో కార్మికుడికి మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా ఉందని, కార్మికుల హక్కులను, సంస్థను కాపాడుకునే విధంగా ఆలోచనలు ఉండాలే తప్ప ఇటువంటి తప్పుడు ఆలోచనలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి, సంపత్, రాంప్రసాద్, భూమయ్య, విజయ్ కుమార్, లక్ష్మీరాజం, నరసాంబరావ్, వెంకటనరసయ్య, సారంగం, వినేష్, రాజేందర్, కిషోర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సమస్య తీర్చేది ఎవరు బాలయ్య

**ముస్తాబాద్ ఆగస్టు 5( జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేక రుల సమావేశంలో మాట్లాడుతున్న మండల స్వర్ణకల అధ్యక్షులు చింతోచి బాలయ్య మాట్లాడుతూ జ్యువెలరీ పనులు లేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు స్వర్ణకరులు, మూడు నెలల నుండి మండలంలోని 90, కుటుంబాలు ఉపాధి లేక కుటుంబం పోషించడం ఇబ్బందికరంగా ఉన్నదని అధికారులకు వినయించుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చెందారు, ఇప్పటికైనా అధికారులు చెరువు తీసుకొని పొరుగు రాష్ట్రం నుండి వచ్చి గోల్డ్ షాపు నిర్వహించడం వలన ఉపాధి లేకుండా పోయిందని అన్నారు, గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న టువంటి స్వర్ణకరులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశం చూపియాలని అధికారులను కోరినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నవీన్ ,అనిల్, సంతోష్, అనిల్, సత్యనారాయణ, రాజు, రమణ శ్రీనివాస్ ,రాజు, గ్రామాల నుండి వచ్చినటువంటి స్వర్ణకారులు పాల్గొన్నారు



## వరద కాలువ నీటి విడుదల కోసం రైతుల మహా ధర్నా



**కథలాపూర్, ఆగస్టు 5 (జనం సాక్షి )**జగిత్యాల జిల్లాకథ లాపూర్ మండల కేంద్రంలో తేదీ 8 – 8–2025 శుక్రవారం రోజున కథలాపూర్ మండల వివిధ గ్రామాల రైతులు, రైతు సంఘాల నాయకులు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు రైతు సమితి శాఖ సభ్యులు మండల వివిధ గ్రామాల రైతులు అందరూ మన కథలా పూర్ మండల కేంద్రంలో 2000 మంది రైతులతో వరద కాలువలోనికి నీటిని విధులు చేయడం కోసం రైతు మహా ధర్నా కార్యక్రమం కలదు. కావున ప్రతి ఒక్కరు పాల్గొని విజయ వంతం చేయగలరు.కథలా పూర్ మండల రైతు సంఘం అధ్యక్షులు రిక్కల సంజీవరెడ్డి పిలుపునివ్వడం జరిగింది.